# రాజధానిలో మరో వర్సిటీ



- కురగల్లులో శంకుస్థాపన
- అమృత విశ్వవిద్యాలయ ఏర్పాటు అభినందనీయం
- సీఎం చంద్రబాబు

**విశాలాంధ్ర-మంగళగిరి :**

నూతన రాజధాని అమరావతిలో అమృత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, విలువలతో కూడిన సమాజాన్ని తయారు చేయడానికి ఈ అమృత యూనివర్సిటీ ఎంతగానో ఉపయోగపడనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లులో నూతనంగా ఏర్పాటు చేయనున్న అమృత విశ్వవిద్యాలయ నిర్మాణ పనులకు బుధవారం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ అమ్మ అమృతానంద ఒక సాధారణ పేద కుటుంబంలో పుట్టి శక్తివంతమైన వ్యక్తిగా తయారు కావడమే కాకుండా అనునిత్యం సమాజం కోసం ఎనలేని సేవలు అందిస్తున్నారని

- మిగతా 2 లో